హరీశ్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబర్ 16: మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాజీ మంత్రి హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై మాజీ మంత్రితో చర్చించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ ఉన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుతో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సాగులో మెళకువలు నేర్పించాలి

సంగారెడ్డి, అక్టోబర్ 16: సాగులో రైతులకు మెళకువలు నేర్పించాలని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫసల్‌వాదిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నెల 22 వరకు శిబిరం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో 132 మంది వలంటీర్లు, ఏడుగురు ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు. మొదటి రోజు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లుపోశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాణిక్యమ్ మాట్లాడుతూ వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, విద్యార్థులు అన్నదాతలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఏడీఏ వెంకటలక్ష్మి, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ నరేంద్రారెడ్డి, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్లు రాహుల్, సరిత పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యమ్

ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సూర్‌రెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 16: జిల్లా కోర్టులో పోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాది బగిలి సూర్‌రెడ్డిని నియమించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయవాది సూర్‌రెడ్డి వట్‌పల్లి మండలం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది. 2006 నుంచి జిల్లా కోర్టులో న్యాయవాద వృత్తిలో కొనసాగుతుండగా బుధవారం పోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పిగించినందుకు మంత్రి దామోదరకు ధన్యవాదాలు తెలిపారు.

చెరుకు రైతులకు లబ్ధి చూకూరుస్తాం

జహీరాబాద్, అక్టోబర్ 16: చెరుకు రైతులకు తమ కార్మాగారం పరంగా అన్ని విధాలుగా లబ్ధిచేకూర్చేలా చర్యలు తీసుకుంటామని రాయికోడ్ మండలం మటూర్‌లోని గోదావరి ఆగ్రో ప్రొడక్షన్ చెక్కర కార్మాగార చైర్మన్ సచిన్ గోయల్ అన్నారు. బుధవారం న్యాల్‌కల్ మండలంలోని మామిడ్గి గ్రామంలో చెరుకు రైతులతో సమావేశమయ్యారు. నవంబర్ 8న క్రషింగ్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్మాగారంలో రోజుకు 2,500 మెట్రిక్ టన్నుల మేరకు క్రషింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులకు కార్మాగారం తరపున కూలీలు, రవాణా చార్జీలను సమకూర్చుతామని పేర్కొన్నారు. అనంతరం మహారాష్ట్రలోని పూణేలోని వసంత్‌దాదా షుగర్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్త చెరుకు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఫ్యాక్టరీ కేన్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరుకు రైతులకు అండగా ఉంటాం

కోహీర్, అక్టోబర్ 16: చెరుకు రైతులకు అండగా ఉంటామని మాటూర్‌కు చెందిన గోదావరి గంగా చక్కెర పరిశ్రమ ప్రతినిధి రవీందర్‌రెడ్డి భరోసా కల్పించారు. బుధవారం మండలంలోని మనియార్‌పల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో చెరుకు రైతులతో సమావేశం నిర్వహించారు. 8 నుంచి రైతుల వద్ద చెరుకును కొంటామని హామీనిచ్చారు. అనంతరం బసంతపూర్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త విజయ్‌కుమార్ చెరుకు పంటకు తెగులు సోకకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కృపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రీజినల్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

పటాన్‌చెరు, అక్టోబర్ 16: రీజినల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌కు రెసోనెన్స్ హైదరాబాద్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సంస్థ పటాన్‌చెరు మండలం నందిగామలోని రెసోనెన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో వివరాలు వెల్లడించారు. రెసోనెన్స్ హైదరాబాద్‌కు చెందిన పదిమంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ చాటి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్(ఐఒక్యూఎం) క్లియర్ చేసి రిజినల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్(ఆర్ఎంవో) 2024కు అర్హత సాధించని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచందర్ రావు తెలిపారు. ఈ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌ను దేశంలోని గణిత ఉపాధ్యాయ సంఘం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఐఒక్యూఎం అనేది ప్రతిష్టాత్మకమైన పరీక్ష అని వివరించారు. ఈ పరీక్షల్లో అతికక్కువ మంది విద్యార్థులే విజయం సాధిస్తారన్నారు. ఐఒక్యూఎంలో ఉత్తీర్ణత సాధించి ఆర్ఎంవోలో అదే కొనసాగిస్తే ఐఐటీ, నీట్‌లో సక్సెస్ కావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా సక్సెస్ సాధించిన రెసోనెన్స్ విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

ప్రమాదవశాత్తు ఆర్ఎంసీ ఆపరేటర్ మృతి

రామచంద్రాపురం, అక్టోబర్ 16: ప్రమాదవశాత్తు ఆర్ఎంసీ మిషన్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన కొల్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన ఎండీ సాగిర్‌ఆలమ్(20) రెండు సంవత్సరాల క్రితం అతడి సోదరుడు జహంగీర్‌తో కలిసి హైదరాబాద్‌కు వచ్చాడు. నల గండ్లలో నివాసం ఉంటూ తెల్లాపూర్‌లోని హైహోమ్ సైట్‌లో అక్షయ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వీచ్చింగ్ ఇండస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి సంబంధించిన ఆర్ఎంసీ ప్లాంట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆర్ఎంసీ మిషన్‌ని క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు గాయాలపాలయ్యాడు. దీంతో అతన్ని హైటెక్‌సిటీలోని యశోద దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి సోదరుడు జహంగీర్ ఫిర్యాదు మేరకు ఎస్సై సురేశ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

బొల్లారం, అక్టోబర్ 16: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డ్ లక్ష్మీ నగర్, 20వ వార్డ్ వినాయక్ నగర్‌లో పలు అభివృద్ధి పనులకు బుధవారం మున్సిపల్ వైర్ పర్సన్ రోజా బాల్‌రెడ్డి కమిషనర్ మంగతాయారుతో కలిసి శంకుస్థాపన చేశారు. లక్ష్మీ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.27 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాల్వతోపాటు రూ.7 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, వినాయక్ నగర్‌లో రూ.49.70 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిహారిక రెడ్డి, సరిత, ఏఈ కిష్టయ్య, కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

రామచంద్రాపురం, అక్టోబర్ 16: బీహెచ్ఈఎల్(భెల్)లోని కమ్యూనిటీ సెంటర్‌లో జాతీయ స్థాయి క్రీడా పోటీలను భెల్ పీఈ అండ్ ఎస్‌డీ విభాగం ఈడీ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. భెల్ ఇంటర్ యూనిట్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో భూపాల్, హరిద్వార్, తిరుచి, రాణిపేట్, ఆర్సీపురం యూనిట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. హాకీ, లాన్ టెన్నిస్ క్రీడలు జరగనున్నాయి. మూడు రోజుల పాటు భెల్ కమ్యూనిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలు కార్మికుల మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, కార్మికులందరూ సోదరభావంతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జీఎం సుబ్రహ్మణ్యం, సీసీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, క్రీడా కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న భెల్ పీఈఅండ్ఎస్‌డీ ఈడీ శ్రీనివాసరావు

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సిర్గాపూర్, అక్టోబర్ 16: వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం సిర్గాపూర్ మండలం వాసర్ శివారులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజవర్గానికి ఒక నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వాసర్ శివారులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం సేకరించిన 25 ఎకరాల విస్తీర్ణంలో నష్టపోతున్న 15 కుటుంబాలకు మరో చోట భూమి ఇచ్చి ఆదుకుంటామని, ఇది తమ ప్రభుత్వ బాధ్యత అని భరోసా కల్పించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మలారెడ్డి, ఆర్డీవో అశోక చక్రవర్తి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్‌షెట్కార్, సుధాకర్‌రెడ్డి, ఆనంద్ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్: వాసర్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి దామోదర, కలెక్టర్ క్రాంతి, ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

నిజాంపేట, అక్టోబర్ 16: ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నదని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నిజాంపేటలో కేసీఆర్ ప్రభుత్వం రూ.1.56 కోట్లు మంజూరు చేసి నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనాన్ని బుధవారం మంత్రి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. నారాయణఖేడ్ వంటి మారుమూల ప్రాంతాల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు అనేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ఆవరణలో మంత్రి చేతులమీదుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, డీఎంహెచ్‌వో గాయత్రిదేవి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడ బిడ్డల పాలిట వరం కల్యాణలక్ష్మి



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

గుమ్మడిదల, అక్టోబర్ 16: ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి అని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గుమ్మడిదల రైతువేదికలో లబ్ధిదారులు 56 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం అవుతుందని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ గంగాభవాని, రెవెన్యూ అధికారులు, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, సురభినాగేందర్‌గౌడ్, మూడుచింతల నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు, నాయకులు తులసీదాస్, మహ్మద్ హుస్సేన్, పడమటి లక్ష్మారెడ్డి, కుమార్‌గౌడ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు రగ్గులు పంపిణీ

జహీరాబాద్, అక్టోబర్ 16: విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలు నెరవేర్చాలని జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్, మండల ప్రత్యేకాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తుర్బా పాఠశాలలో విద్యార్థినులకు సిగ్నోడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రగ్గులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం

పంపిణీ చేసిన రగ్గులతో విద్యార్థినులు

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

కోహీర్, అక్టోబర్ 16: విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని దిగ్వాల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది గోడలు నీటితో తడిశాయని అక్కడ విద్యుత్ సరఫరా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గదుల సంఖ్య సరిపోకపోతే ప్రతిపాదనలు పంపించాలని కోరారు. జహీరాబాద్‌లో నిర్మించిన మార్కెట్ సమూదాయ భవనాన్ని ప్రారంభించాలని కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. ఎంపీడీవో భారతి, ఎంపీవో వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ రాములు, ప్రకాశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

సదాశివపేట, అక్టోబర్ 16: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్‌పాటిల్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా ఆనంద్ కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లెటర్ ప్యాడ్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సదాశివపేట మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. అనంతరం గొల్లగూడెం, సదాశివపేట బైపాస్ జంక్షన్ వద్ద విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు స్థలాన్ని పరిశీలించారు.

అనుమతులు లేకుండా కూరగాయల షెడ్డు ఏర్పాటు

బొల్లారం, అక్టోబర్ 16: ఐడీఏ బొల్లారం ఎన్రిచ్ ఏరియాలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కూరగాయల షెడ్డు ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం భారీ వాహనాలతో రద్దీగా ఉండే పారిశ్రామిక వాడలోని రోడ్డు పక్కనే మున్సిపల్ అధికారులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్డు ఏర్పాటైందని, ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా తగిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామికవాడ ప్రజలు కోరుతున్నారు.

విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులు

జహీరాబాద్, అక్టోబర్ 16: నియోజవర్గంలోని ఆయా మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. బుధవారం జహీరాబాద్, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల పరిధిలోని పాఠశాలల్లో 68 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. అనంతరం ఆయా మండలాల కేంద్రాల్లోని ఎమ్మార్సీ కార్యాలయాల్లో నియామకపత్రాలను ఎంఈవోలకు అందజేశారు. కొత్తగా వీధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు ఆయా మండలాలకు చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ఎంఈవోలు బస్వరాజ్, మారుతీరాథోడ్ పాల్గొన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయంలో నియామకపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

వైభవంగా వ్రత మహోత్సవం

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 16: ఫసల్వాదీలోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో బుధవారం గర్భణ్యాస కౌము ది వ్రత మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. విద్యాపీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భణ్యాస కౌముది కార్యక్రమాన్ని సాయంత్రం నిర్వహించగా, సాయం త్రం 7 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు వ్రత మహోత్సవం భక్తి శ్రద్ధలతో కొనసాగింది. విద్యాపీఠం సభ్యులు కృష్ణమూర్తి, సంజయ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

గర్భణ్యాస పూజ నిర్వహిస్తున్న డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన

హత్నూర, అక్టోబర్ 16: మండలంలోని కాసాలలో మూడు రోజులుగా కొనసాగుతున్న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు బుధవారం ముగిశాయి. ఆఖరి రోజు దుర్గమ్మ, ఊరడమ్మల విగ్రహాల ప్రతిష్ఠాపన వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగింది. ఈ ఉత్సవాలకు రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తిభావం అలవర్చుకోవాలన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. కార్యక్రమంలో అంగడిపేట మహారాజ్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు వేయాలి

సదాశివపేట, అక్టోబర్ 16: ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల అంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాలను కలుపుకొని లబ్ధిదారులను ఎంపిక చేసేలా కమిటీలు వేయాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, నాయకులు సుధాకర్, దశరథ్, అశోక్, నరేశ్‌గౌడ్, రాములు, పాండునాయక్, విఠల్‌రెడ్డి, సూర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవో లక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమిటీలను రద్దు చేయాలి

జహీరాబాద్, అక్టోబర్ 16: గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమాచారం లేకుండా ఏక పక్షంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు.

ఇందిరమ్మ కమిటీల ఎంపిక ఇలాగేనా?

కోహీర్, అక్టోబర్16: ప్రజాస్వామ్య పద్ధతిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోహీర్ పట్టణం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతికి వినతిపత్రం ఇచ్చారు. గ్రామ సభల ద్వారా కొత్త కమిటీలు నియమించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, రవికిరణ్, రమేశ్, సిద్దప్ప, కలీం, నర్సింహులు, కృష్ణ, గోపాల్‌గౌడ్, రఫీక్, అత్తార్, వినోద్, రాచన్న తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు తలెత్తవద్దు

రామచంద్రాపురం, అక్టోబర్ 16: పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్‌లోని ఓల్డ్ ఎంఐజీలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డివిజన్‌లో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రోడ్లపై చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. బల్దియా చేపట్టిన 21 రోజుల శానిటేషన్ డ్రైవ్‌ని డివిజన్‌లో పకడ్బందీగా అమలు చేయాలని, పేరుకుపోయిన చెత్తాచెదారం, గ్రీన్‌వేస్టును తొలిగించాలన్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై కాకుండా చెత్త సేకరణ కార్మికులకు అందజేయాలని కోరారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యవంతంగా ఉంటామన్నారు. సొసైటీ డైరెక్టర్లు వెంకట్‌రావు, సుబ్బారావు, నారాయణగౌడ్, బల్దియా మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ వెంకటేశ్ ఉన్నారు.

చెత్తను తొలిగిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, అక్టోబర్ 16: అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసానిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో హుగ్గేల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.2,37,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, బీఆర్ఎస్ నాయకులు దత్తరెడ్డి, రాములు, శంకర్‌యాదవ్, కిష్టారెడ్డి, మధు, షకీల్, రాథోడ్ బీంరావు ఉన్నారు.

వర్షపు నీటిలో నుంచే ప్రయాణం చేస్తున్న వాహనదారులు

చిన్నవానకే చిత్తడైన రోడ్డు

రామచంద్రాపురం, అక్టోబర్ 16: చిన్నపాటి వర్షానికే రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేడియల్ రోడ్డులో ఎస్‌బీఐ, వకుల టిఫిన్స్ సమీపంలో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలుస్తున్నది. వర్షపు నీటితోపాటు డ్రైనేజీ నీరు కూడా నిలువడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు ఓపెన్ డ్రైన్ సరిగ్గా లేకపోవడంతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమస్యపై వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలంటూ టీనా అధ్యక్షుడు రమణ, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

భక్తులకు అన్నదానం

జహీరాబాద్, అక్టోబర్ 16: మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీమాత దర్శనం కోసం పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహారాష్ట్రంలోని తీర్థ్‌గుండం ప్రాంతంలో అమ్మవారి దర్శనానికి వెళ్తున్న మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతానికి చెందిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి లావణ్య

నాసిరకం ఎరువులు అమ్మితే చర్యలు

జహీరాబాద్, అక్టోబర్ 16: జహీరాబాద్ పట్టణంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయాధికారి లావణ్య తనిఖీ